## క్లుప్తంగా

### విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

జమ్మలమడుగు రూరల్‌ : దాల్మియా భారత్‌, ఏపీ రాష్ట్ర స్కిల్‌ డెవలప్‌మెంట్‌ కార్పొరేషన్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ పాలిటెక్నిక్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ సురేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ ఆధారిత సేవలు, కంప్యూటర్‌ పరిజ్ఞానం, ఎలక్ట్రీషియన్‌ కోర్సులకు ఉచిత శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. పది పాసై 18 సంవత్సరాలు నిండి ఉండాలన్నారు. వివరాలకు 8897216212, 9182819870 నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

### సిమెంట్‌ రోడ్డు ప్రారంభం



సిమెంట్‌ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ

జమ్మలమడుగు రూరల్‌ (మైలవరం) : మండలంలోని చిన్నవెంతుర్ల, పెద్దవెంతుర్ల గ్రామాల మధ్య రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన సిమెంట్‌రోడ్డును మండల ఎంపీపీ చేరెడ్డి చెన్నకేశవరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వై.రామచంద్రారెడ్డి, ఏఈ వెంకటేశ్వర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

కమలాపురం : డెంగీ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అర్బన్‌ హెల్త్‌ సెంటర్‌ మెడికల్‌ ఆఫీసర్‌ నందకుమార్‌ తెలిపారు. శుక్రవారం స్థానిక పూలే రెసిడెన్షియల్‌ స్కూల్‌లో విద్యార్థులకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు. వ్యాధి–నివారణ అంశాలపై విద్యార్థులకు వ్యాస రచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మలేరియా సబ్‌ యూనిట్‌ అధికారి నాగలక్ష్మీరెడ్డి, ప్రిన్సిపాల్‌ సుధారాణి, ఏఎస్‌ఎం ధనలక్ష్మి, ఆశాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలకు కంప్యూటర్‌ వితరణ



పాఠశాలకు కంప్యూటర్‌ను అందజేస్తున్న ఉపాధ్యాయుడు కృష్ణమోహన్‌

లింగాల : స్థానిక జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో పనిచేస్తున్న సోషియల్‌ ఉపాధ్యాయుడు వీరబోయిన కృష్ణమోహన్‌ శుక్రవారం కంప్యూటర్‌ను వితరణగా అందించారు. కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్‌ ఎస్‌.ప్రసాద్‌, వికలాంగుల నెట్‌వర్క్‌ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### సామరస్యంగా పండుగను జరుపుకోవాలి

వేంపల్లె : మొహర్రం పండుగ సందర్భంగా ప్రజలందరూ సామరస్యంగా పండుగను జరుపుకోవాలని వేంపల్లె సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ ఆవరణలో అన్ని మతాల ప్రజలకు పీస్‌ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్‌ ఎస్‌.ఎఫ్‌.బాషా, హకీం, గంగాధర, షబ్బీర్‌, కృష్ణయ్య,న రాము, బాబా ఫక్రుద్దీన్‌, రహమతుల్లా ఖాన్‌ తదితరులు పాల్గొన్నారు.

### సీతాలమ్మతల్లి చల్లగా చూడమ్మా

చెన్నూరు : మండలంలోని రామనపల్లి నడివీధిలో వెలసిన సీతాలమ్మతల్లికి గ్రామస్తులు శుక్రవారం 108 బిందెలతో అభిషేకం చేయించారు. పూజా కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్‌ రామన శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

### నేడు చెన్నూరుకు ఎమ్మెల్యే రాక

చెన్నూరు : స్థానిక ఉప్పరపల్లె ఎంపీయూపీ పాఠశాలలో శనివారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారని ఉప్పరపల్లె వైఎస్సార్‌ సీపీ నాయకులు తెలిపారు.

### నేడు వీరపునాయునిపల్లెలో.

వీరపునాయునిపల్లె : మండలంలోని గంగిరెడ్డిపల్లె సచివాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొంటారని మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

### నేడు ఇప్పట్లలో

లింగాల : మండల పరిధిలోని ఇప్పట్ల గ్రామ సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సురేంద్రనాథ్‌ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ అమృత, జెడ్పీటీసీ పుష్ప, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరవుతారన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

# నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



కొండాపురంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి



పులివెందులలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లను అందిస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌ వరప్రసాద్‌

కొండాపురం : నిరుపేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే డాక్టర్‌ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం కొండాపురం గ్రామ సచివాలయంలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపీపీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ ఎద్దుభారతిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం 832 సర్టిఫికేట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అలాగే రేగడిపల్లె గ్రామంలో ఉపమండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 436 మందికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో చింత రాజారెడ్డి, కొండు రామిరెడ్డి, చోటు, వి.రామంజినేయుల్‌రెడ్డి, పెద్దిరెడ్డి, బాల నాగిరెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంపీడీఓ నాగప్రసాద్‌, డీటీ మీనా, ఎఓ శ్రీనివాసులరెడ్డి, అధికారులు పాల్గొన్నారు

**పులివెందులలో**

పులివెందుల టౌన్‌ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ, వలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రభుత్వ పథకాలను దళారీల బెడద లేకుండా నేరుగా ప్రజలకు అందేలా చేశారని మున్సిపల్‌ చైర్మన్‌ వరప్రసాద్‌ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీలోని వార్డు సచివాలయంలో మున్సిపల్‌ కమిషనర్‌ నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 1180 తదితర పత్రాలను లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ హాఫీజ్‌, కౌన్సిలర్లు లక్ష్మీభార్గవి, రామాంజనమ్మ, కోడి రమణ, మార్కెట్‌ యార్డు చైర్మన్‌ చిన్నప్ప, సివిల్‌ సప్లయ్‌ రాష్ట్ర డైరెక్టర్‌ హాలు గంగాధర రెడ్డి, దూదేకుల సంఘ అధ్యక్షుడు రసూల్‌, జగనన్న కన్వీనర్లు, గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, డీటీ సుజిత్‌, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

**జమ్మలమడుగులో..**

జమ్మలమడుగు : పట్టణంలోని 19, 20వ వార్డుల సచివాలయం పరిధిలో ఉన్న గౌసియా షాదీఖానాలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్‌ మూలె సుధీర్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ వేల్పుల శివమ్మ, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ పోరెడ్డి రామలక్షుమ్మ, కౌన్సిలర్‌ షామీర్‌ మున్సిపల్‌ కమిషనర్‌ జి.వెంకట్రామిరెడ్డి, డీటీ వేణు తదితరులు పాల్గొన్నారు.

**వేంపల్లెలో..**

వేంపల్లె : పట్టణంలోని 7వ సచివాలయంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ చంద్రఓబుళరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను వారు అందజేశారు. కార్యక్రమంలో మండల యూత్‌ కన్వీనర్‌ రవిశంకర్‌గౌడ్‌, డైరెక్టర్‌ సల్మా, ఎంపీటీసీలు భారతి, కటిక చంద్రశేఖర్‌, రాజ్‌కుమార్‌, డీటీ శివలక్ష్మి, వార్డు మెంబర్లు, సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

**సింహాద్రిపురంలో..**

సింహాద్రిపురం : స్థానిక రెండవ సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మార్కెట్‌ యార్డు చైర్మన్‌ రామ్మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం 120 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో జగనన్న సురక్ష మండల కన్వీనర్‌ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ రామ్మోహన్‌, ఎంపీడీఓ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**పెద్దముడియంలో..**

పెద్దముడియం : పెద్దపసుపుల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మార్కెట్‌ యార్డు చైర్మన్‌ పి.వి.రమణారెడ్డి లబ్ధిదారులకు 346 సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ కటారు నిర్మల, వైస్‌ సర్పంచ్‌ రమణారెడ్డి, ఎంపీటీసీ మల్లయ్య, బాబురెడ్డి, సర్వేష్‌రెడ్డి, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

**మైలవరంలో..**

జమ్మలమడుగు రూరల్‌ (మైలవరం) : మండలంలోని వద్దిరాల సచివాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో మైలవరం మండల ఎంపీపీ చేరెడ్డి సావిత్రి పాల్గొని ప్రజలకు రేషన్‌కార్డులు, సర్టిఫికేట్లను ఆమె అందజేశారు. జడ్పీటీసీ మహలక్ష్మీ, ఎంపీటీసీ శారదమ్మ, సర్పంచ్‌ జయశ్రీ, తహసీల్దార్‌ తిరుపతయ్య, ఎంపీడీఓ వై.రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ ధన్నవాడ మహేశ్వరరెడ్డి, చేరెడ్డి చెన్నకేశవరెడ్డి, రామాంజనేయయాదవ్‌, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**తొండూరులో..**

తొండూరు : మండలంలోని మల్లేల గ్రామ సచివాలయంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శాప్‌ రాష్ట్ర డైరెక్టర్‌ రవీంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్‌ సనన్న, తహసీల్దార్‌ బాలనరసింహులు, ఎంపీడీఓ విష్ణుప్రసాద్‌, సర్పంచ్‌ రజియా, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

**ముద్దనూరులో..**

ముద్దనూరు : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కళావతి, ఇంద్రాణి, ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి, తహసీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## పక్షవాతానికి ప్రత్యేక చికిత్సలు



సమావేశంలో పాల్గొన్న డాక్టర్‌ ఐసీ దినేష్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్‌ : పట్టణంలోని దినేష్‌ మెడికల్‌ ఆసుపత్రిలో పక్షవాతానికి మెరుగైన చికిత్సలు అందిస్తున్నట్లు దినేష్‌ మెడికల్‌ సెంటర్‌ ఎండీ డాక్టర్‌ ఐసీ దినేష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పులివెందుల పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ప్రభుత్వాసుపత్రి, ప్రైవేట్‌ ఆసుపత్రుల వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్షవాతం లక్షణాలు ఉంటే వెంటనే 5 గంటల్లో ఆసుపత్రికి తీసుకొస్తే వాటికి సంబంధించిన ఇంజెక్షన్లు ఇచ్చి పక్షవాతం పోయే విధంగా చేయవచ్చునన్నారు. అలాగే ఆసుపత్రిలో ఎండోస్కోపి, కొలనోస్కోపీ, అన్ని ఎమర్జెన్సీ కేసులకు సంబంధించి ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రక్తపు వాంతులు, పేగు మడత పడటం వంటి వాటికి కూడా మెరుగైన చికిత్సలు అందిస్తున్నామన్నారు. అలాగే వైఎస్సార్‌ ఆరోగ్య శ్రీ కింద వచ్చే జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వైద్యులు నారాయణ రెడ్డి, హర్షవర్ధన్‌, సుప్రజ, ఇంద్రారెడ్డి, బాలనాగిరెడ్డి, రాఘవరెడ్డి, సదాశివారెడ్డి, చక్రపాణి, నాయక్‌, శరణ్యారెడ్డి, పవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొప్పర్తి సర్పంచ్‌గా లక్ష్మీనారాయణరెడ్డి



చింతకొమ్మదిన్నె : మండలంలోని కొప్పర్తి పంచాయతీ నూతన సర్పంచ్‌గా కోకటం లక్ష్మీ నారాయణరెడ్డిని నియమించినట్లు ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి తెలిపారు. గతంలో ఉన్న కోకటం సుజాత అనే సర్పంచ్‌ పంచాయతీ నిధులు దుర్వినియోగం చేయడంతో వార్డు మెంబర్లు ఉప సర్పంచ్‌గా ఉన్న లక్ష్మీనారాయణరెడ్డిని సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎంపీడీవో తెలిపారు.

## రేపు ప్రముఖ వైద్య నిపుణుల రాక

– ఉచిత షుగర్‌ పరీక్షలు

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్‌ మెడికల్‌ సెంటర్‌(గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. చర్మవ్యాధుల ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్‌ ఎస్‌.సౌజన్య సోరియాసిస్‌, తామర, గజ్జి, ఫంగస్‌ ఇన్‌ఫెక్షన్‌, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రముఖ కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్‌ దినేష్‌కుమార్‌రెడ్డి కిడ్నీలో రాళ్లు, కిడ్నీ వాపు, కిడ్నీ గడ్డలు, కిడ్నీ అండ్‌ యూరిన్‌ ఇన్ఫెక్షన్‌, మూత్ర సమస్యలు తదితర జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుండి ప్రముఖ గుండె జబ్బులు వైద్య నిపుణులు డాక్టర్‌ హితేష్‌రెడ్డి గుండె సంబంధిత జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ప్రముఖ సర్జికల్‌ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్‌ వైద్యులు డాక్టర్‌ డి.వి.నారాయణరెడ్డి ఆసుపత్రిలో 24 గంటలు అందుబాటులో ఉండి ఎండోస్కోపీ, కోలోనోస్కోపీ, అన్ని జీర్ణకోశ, లివర్‌, ప్యాంక్రియాస్‌ క్యాన్సర్‌లకు ఆపరేషన్లు చేస్తారన్నారు. అలాగే ప్రముఖ షుగర్‌ స్పెషలిస్ట్‌ డాక్టర్‌ వై.జి.హర్షవర్ధన్‌రెడ్డి ఉచిత షుగర్‌ పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. షుగర్‌ పరీక్షలు చేయించాలనుకునేవారు పడగడపున ఏమి తినకుండా రావాలన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్‌ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

### వాసవీమాతకు అధిక శ్రావణ మాస పూజలు



ప్రత్యేక అలంకారంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి

పులివెందుల టౌన్‌ : పట్టణంలోని శ్రీవాసవీకన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో వాసవీమాత శుక్రవారం పసుపు, కుంకుమ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని భక్తులు దర్శించుకుని అధిక శ్రావణ మాస పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు మాదవీలత, సభ్యులు పాల్గొన్నారు.

## భూ సర్వేపై రైతులకు అవగాహన




మాట్లాడుతున్న రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్‌ రామన శ్రీలక్ష్మి

చెన్నూరు : వైఎస్సార్‌ జగనన్న భూ రక్ష భూ రీసర్వేను డ్రోన్‌షై ద్వారా చేపట్టి రైతుల భూ హద్దులను నిర్ణయిస్తున్నామని మండల సర్వేయర్‌ సోమశేఖర్‌ తెలిపారు. శుక్రవారం రామనపల్లి గ్రామ సచివాలయంలో రైతులకు వైఎస్సార్‌ జగనన్న భూ రక్ష భూ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామనపల్లి గ్రామానికి సంబంధించి 12 వందల 62 ఎకరాల 73 సెంట్లల్లో రీ సర్వే నిర్వహించామన్నారు. రాష్ట్ర అటవీ శాఖ డైరెక్టర్‌ శ్రీలక్ష్మి మాట్లాడుతూ గతంలో భూ సర్వేకి సంబంధించి రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే వారని, ప్రస్తుతం అలాంటి బాధలు లేకుండా ప్రభుత్వమే రైతుల వద్దకు వచ్చి వారి భూమికి సరిహద్దులు చూపిస్తోందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శాంతమ్మ, విలేజ్‌ సర్వేయర్‌ వెంకటశివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

### వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

పులివెందుల టౌన్‌ : ఇతర ఏజెన్సీల నుంచి మా ఏజెన్సీకి బదిలీ అయిన వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తామని శ్రీసాయి గ్యాస్‌ ఏజెన్సీ నిర్వాహకులు రాజ్యలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ పట్టణ పరిధిలోని హెచ్‌పీ గ్యాస్‌ వినియోగదారులను శ్రీసాయి హెచ్‌పీ గ్యాస్‌ ఏజెన్సీలోకి బదిలీ కావడం జరిగిందని.. ఈ బదిలీలకు సంబంధించి పలువురు వినియోగదారులను భయభ్రాంతులను చేసే విధంగా రేషన్‌ కార్డు రద్దు అవుతుందని.. కనెక్షన్లు కూడా కోల్పోవడం జరుగుతుందని.. అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తారంటూ పలు రకాల వదంతులు చేస్తున్నారని.. ఆ వదంతులలో వాస్తవాలు ఏవీ లేవన్నారు. గ్యాస్‌ బుక్‌ చేసిన 24 గంటల్లో డెలివరీ చేస్తామన్నారు. పులివెందులలోని నారాయణ స్కూలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసాయి హెచ్‌పీ గ్యాస్‌ ఏజెన్సీని గ్యాస్‌ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్‌



విద్యార్థులకు విద్యా కానుక కిట్‌ను అందజేస్తున్న అంబవరం ప్రభాకర్‌రెడ్డి

చింతకొమ్మదిన్నె : ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి జగనన్న విద్యా కానుక కిట్లు అందిస్తున్నట్లు సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్‌ అంబవరం ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం చింతకొమ్మదిన్నె మండలం ప్రకాశంపల్లిలోని ఆశా ఫౌండేషన్‌ బధిరుల పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న విద్యా కానుక కిట్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. బధిరులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో సైతం ప్రత్యేక అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిస్టర్‌ జ్యోతిష్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### 24న వేంపల్లెకు పీఠాధిపతి రాక

వేంపల్లె : పట్టణంలోని శ్రీవృషభాచలేశ్వరస్వామిని ఈనెల 24వ తేదీన హిందు ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపకులు శ్రీకాకుళం నైమిశారణ్య పీఠాధిపతి శ్రీబాలబ్రహ్మనంద సరస్వత స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆలయ ఈఓ శ్రీధర్‌, ఆలయ చైర్మన్‌ కె.వెంకటేష్‌లు తెలిపారు. అనంతరం మెయిన్‌బజార్‌లో ఉన్న శ్రీఆంజనేయస్వామి ఆలయంలో సాయంత్రం 4 గంటలకు శ్రీశివ పురాణం గురించి భక్తులకు వివరిస్తారన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

చెన్నూరు : ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని వైద్య సిబ్బంది శుక్రవారం స్థానిక కొత్తగాంధీనగర్‌లో ఇంటింటికీ వెళ్లి సీజన్‌ వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్‌హెచ్‌టీసీ సిబ్బంది, ఏఎన్‌ఎం ఆశా వర్కర్‌ రజని పాల్గొన్నారు.





### రెడ్‌జోన్‌లో ధైర్యంగా సేవలు



వేంపల్లె పట్టణంలో 11వ వార్డుకు చెందిన వలంటీర్‌ తేజ సేవలను మరువలేమని స్థానికులు కొనియాడారు. కరోనా సమయంలో గరుగు వీధి ప్రాంతం రెడ్‌జోన్‌గా ఉండేది. పాజిటివ్‌ రోగులను గుర్తించడం, క్వారంటైన్‌ సెంటర్‌కు తరలించడం, వారితో కాంటాక్టు ఉన్న అనుమానితులకు వైద్య పరీక్షలు చేయడంలో తేజ ధైర్యంగా ముందుకు సాగింది. ఫీవర్‌ సర్వేలో పాల్గొని కరోనా లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు చేయించేది. హోమం ఐసోలేషన్‌లో ఉన్న వారికి మందులు అవసరమైన కూరగాయలు ఇంటికి చేర్చింది. అప్పటి కరోనా బాధితులు ఇప్పటికీ తేజ సేవలను గుర్తు చేసుకుంటూ అభినందిస్తున్నారు. – వేంపల్లె

### బంధువులా బాగోగులు చూసుకుంది



నాపేరు ఉయ్యాల అమ్మణ్ణి, నేను వేంపల్లెలోని గరుగువీధిలో నివాసముంటున్నాను. కరోనా సమయంలో సొంతవాళ్లు కూడా పలకరించేందుకు భయపడేవారు. ఆ సమయంలో మా వార్డు వలంటీర్‌ తేజ ఎంతో అండగా నిలిచింది. పాలు, గుడ్లు, కూరగాయలతోపాటు మందులను కూడా ఇంటికి చేర్చింది. ప్రతి నెలా 1వ తేదీ ఉదయాన్నే ఇంటికి వచ్చి తలుపు తట్టి పింఛన్‌ అందించింది.

### సేవలు చేయడంలో ముందుంటాడు



వేముల మండలం నల్లచెరువుపల్లె ఎస్సీ కాలనీకి చెందిన వలంటీర్‌ అనిల్‌కుమార్‌ ప్రజలకు సేవలు చేయడంలో ముందుంటాడు. తన పరిధిలోని 50 ఇళ్లలోని అర్హత కలిగిన వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారికి పథకాలు అందేటట్లు చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు. పింఛన్‌ ఇవ్వడంలోనూ, పథకాల సమాచారం చేరవేయడంలో ముందుంటున్నాడు. – వేముల

### సొంతింటి బిడ్డలా సేవలు అందిస్తున్నాడు



నా పేరు సారమ్మ, నల్లచెరువుపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్నాను. ఆరోగ్యం సరిగా లేక కడపలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే మా వలంటీర్‌ అనిల్‌కుమార్‌ కడపలోని ఆసుపత్రికి వచ్చి పింఛన్‌ అందించాడు. మాలాంటి వృద్ధులకు సొంతింటి బిడ్డలా సేవలు అందిస్తున్నాడు. గతంలో పింఛన్‌ కోసం పడిన ఇబ్బందులు వలంటీర్‌ వ్యవస్థతో తీరిపోయాయి.

### కరోనా సమయంలోనూ వలంటీర్ల సేవలు



చెన్నూరు సచివాలయం–2 వలంటీర్‌గా పనిచేస్తున్న సునీల్‌కుమార్‌ కరోనా సమయంలో కూడా తన సేవలను కొనసాగించి అక్కడివారి మన్ననలు పొందాడు. 8వ వార్డులో కొంత మంది వృద్ధులు వారి ఇళ్లలో ఒంటరిగా ఉండేవారు. కరోనా సమయంలో వారు భోజనానికి ఇబ్బందిపడేవారు అలాంటివారికి సునీల్‌కుమార్‌ భోజనం ప్యాకెట్లను అందించేవాడు. సొంత రక్త సంబంధీకులు కూడా పట్టించుకునేవారు కాదు. ఆసమయంలో వలంటీర సునీల్‌కుమార్‌ వారికి ఎంతగానో ఉపయోగపడ్డాడు. – చెన్నూరు

### మనవడిలా వచ్చి భోజనం ప్యాకెట్‌ ఇచ్చేవాడు



నేను ఓ వృద్ధురాలిని, నేను చెన్నూరులోని 8వ వార్డులో ఉంటాను. కరోనా సమయంలో నా సొంతవాళ్లు వచ్చేదానికి భయపడేవారు. ఆ సమయంలో మా వలంటీర్‌ సునీల్‌కుమార్‌ నా మనవడిలా వచ్చి నాకు భోజనం ప్యాకెట్‌ ఇచ్చేవాడు. అంతేకాదు నాలాంటి వారికి ఎంతోమందికి సునీల్‌ భోజనం ప్యాకెట్లు అందించాడు. నాకు ఏ సమస్య ఉన్నా చేసిపెట్టేవాడు.

## వైఎస్సార్‌ కాపు నేస్తానికి దరఖాస్తు చేసుకోండి

పులివెందుల టౌన్‌ : వైఎస్సార్‌ కాపు నేస్తం పథకానికి ఏపీ మంత్రివర్గం ఆమోదం తెలిపిందని.. కావున కాపు, బలిజ, తెలగ, ఒంటరి మహిళలందరూ 45 ఏళ్ల నుంచి 60 ఏళ్లలోపు మహిళలు కాపు నేస్తం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్‌ పేర్కొన్నారు. ఈ పథకానికి కుటుంబ ఆదాయం రూ.10 వేలలోపు ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగులు పెన్షన్‌ పొందువారు, ఆదాయ పన్ను చెల్లించేవారు అనర్హులన్నారు. ఆధార్‌, బ్యాంకు అకౌంట్‌ పుస్తకం మొదటి పేజీ, కుల, ఆదాయ సర్టిఫికెట్లు జత చేయాలన్నారు. కుల, ఆదాయ సర్టిఫికెట్ల కొరకు మీ గ్రామ సచివాలయంలో కానీ, జగనన్న సురక్ష కార్యక్రమాలలో కానీ ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలిపారు. ఈనెల 22వ తేదీలోపు ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

వేంపల్లె : మండలంలోని గిడ్డంగివారిపల్లె, టి.వెలమవారిపల్లె, తాళ్లపల్లె, అయ్యవారిపల్లె, రామిరెడ్డిపల్లె, అలిరెడ్డిపల్లె సబ్‌స్టేషన్లల్లో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 11.30 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌ రూరల్‌ ఏఈ శివప్రసాద్‌ ఒకప్రకటన ద్వారా తెలిపారు. అలాగే వేంపల్లె పట్టణ పరిధిలోని వైఎస్‌ రాజారెడ్డి నగర్‌, చింతల మడుగుపల్లె సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8.15గంటల నుంచి రూ.11.30గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్‌ ఏఈ చంద్ర తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి సహకరించాలని వారు కోరారు.

**పెండ్లిమర్రిలో..**

పెండ్లిమర్రి : వేంపల్లెలోని విద్యుత్‌ సబ్‌ స్టేషన్‌లో శనివారం విద్యుత్‌ లైన్లు మరమ్మతుల కారణంగా నంది మండలం ఫీడర్‌ పరిధిలోని గ్రామాలకు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆపరిధిలోని రైతులు, వినియోగదారులు గమనించాలని ఆయన కోరారు.

## పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

పులివెందుల రూరల్‌ : మొహరం పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని అర్బన్‌ సీఐ రాజు తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల పరిధిలోని ఇ.కొత్తపల్లె గ్రామంలో ముస్లిం మత పెద్దలతో పీస్‌ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర మొహరం పండుగ సమయంలో ఎటువంటి వర్గ విభేదాలకు తావు లేకుండా అందరూ కలిసి మెలిసి సమష్టి కృషితో భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు తావు లేకుండా నిబంధనల మేరకు జరుపుకోవాలన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఊరేగింపు సమయంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత భవన నిర్మాణాలు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న జేసీ గణేష్‌కుమార్‌

కడప సెవెన్‌రోడ్స్‌ : గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు తదితర ప్రాధాన్యత భవనాలను సెప్టెంబరు 15 నాటికి పూర్తి చేయాలని జాయింట్‌ కలెక్టర్‌ గణేష్‌కుమార్‌ సంబంధిత అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్‌ పర్యవేక్షక ఇంజనీరు శ్రీనివాసులురెడ్డితో కలిసి శుక్రవారం కలెక్టరేట్‌ సభా భవనంలో ఈ అంశంపై ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని బద్వేలు, పులివెందుల నియోజకవర్గాల్లో భవన నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని, ఆగస్టు 15 నాటికి పూర్తవుతాయని పంచాయతీరాజ్‌ ఎస్‌ఈ శ్రీనివాసులురెడ్డి జేసీ దృష్టికి తీసుకు వచ్చారు. ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాల్లో కూడా నిర్దేశిత సమయంలోపు మొత్తం 279 భవన నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. జేసీ మాట్లాడుతూ భవన నిర్మాణాలకు ప్రతి వారం రూ. 75 కోట్లు విడుదల చేసేందుకు ఆర్థికశాఖ అనుమతించిందని వెల్లడించారు. సిమెంటుకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే స్థానికంగానే పరిష్కరించుకోవాలని సూచించారు.